## జేఎన్‌టీయూ-జర్మనీ విద్యార్థులతో మీట్-గ్రీట్

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ-జర్మనీ ఎంవోయూ కోర్సు ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్స్ అండ్ మాస్టర్స్ ప్రోగ్రామ్(ఐఐబీఎంపీ) ద్వితీయ ఏడాది విద్యార్థులతో మంగళవారం వర్సిటీలో మీట్-గ్రీట్ కార్యక్రమం జరిగింది. గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కోర్సులో పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటీవల జర్మనీలో ఇంటర్న్‌షిప్ కోసం ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఇటీవల జర్మనీ వర్సిటీల సందర్శనలో విశేషాలను అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.కామాక్షిప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో రెక్టార్ డాక్టర్ ఎ.దామోదరం, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జయలక్ష్మి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.శాంతిశ్రీ, జే-టీబీఐ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఆశారాణి, ఐఈఎస్ గ్రూప్ ఎండీ రాజ్ వంగపండు పాల్గొన్నారు.



విద్యార్థులతో వీసీ టీకేకే రెడ్డి

## సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



విద్యార్థులతో వీసీ కిషన్ కుమార్ రెడ్డి

బాలానగర్: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యా బృందాలతో కలిసి పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలని జేఎన్‌టీయూహెచ్ వీసీ టి. కిషన్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వర్సిటీ గోల్డెన్ జూబ్లీహాల్‌లో జరిగిన 'ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్స్ అండ్ మాస్టర్స్ ప్రోగ్రామ్'లో భాగంగా రెండో సంవత్సరం విద్యార్థులతో ముచ్చటించారు. అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్, కోర్సు కోఆర్డినేటర్ ఏ.టి. నాయక్, సి.ఎస్.ఈ.హెడ్ కె. శాంతి, జే–టిబిఐ డైరెక్టర్ ఏ. ఆశారాణి పాల్గొన్నారు.

## జర్మనీ కోర్సుల్లో ప్రవేశానికి కౌన్సెలింగ్ నేడు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ-జర్మనీ ఎంవోయూ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు. ఐదేళ్ల ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్స్ అండ్ మాస్టర్స్ ఇన్ ప్రొఫెషనల్(ఐఐబీఎంపీ) కోర్సుల్లో ప్రవేశానికి మొత్తం 174 దరఖాస్తులు అందాయి. ఇందులో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ రెండు వేర్వేరు కోర్సులు నిర్వహిస్తున్నారు. ఒక్కో కోర్సులో 60 చొప్పున మొత్తం 120 సీట్లు ఉండగా 174 దరఖాస్తులు అందాయన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి వర్సిటీ ప్రవేశాల విభాగంలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.


…హారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి
…జిల్లా 7వ అదనపు జిల్లా న్యాయమూర్తి,
ఏలూరు వారి కోర్టులో
…A.No.1298/2024 in O.S.No.26/2010
…etween:
…డ్డి శివరామకృష్ణ మరియు వగైరాలు
మరియు … పిటీషనరులు
…ంగెళ్ల వెంకట రాంబాబు మరియు
…గైరాలు … రెస్పాండెంట్లు
…o,
…-4: Alluri Bhanu …